కాసానికి బాసటగా నిలుస్తాం

చేవెళ్లలో విజయబావుటా ఎగురవేస్తాం

బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు.. : బీసీ సంఘాలు

బీసీలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ అంటేనే బీసీ సంఘాల నాయకులు మండిపడుతున్నారు. ఆ పార్టీకి మళ్లీ అవకాశమిస్తే ఎదురయ్యే పరిస్థితులను గుర్తు చేసుకుని ఆందోళన చెందుతున్నారు. కులంహకార నేతలకు బుద్ధి చెబుదామని ముక్తకంఠంతో తెలుపుతున్నారు. బీసీ బిడ్డకే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేస్తున్నారు. కాసానికి బాసటగా నిలిచి చేవెళ్లలో విజయబావుటా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాసానికి పట్టం కట్టడంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తున్నారు. బీసీ కులాలన్నీ ఏకతాటిపైకి రావడమే కాకుండా..ఊరూరా సమావేశాలు నిర్వహించి బీసీలను చైతన్యపర్చాలని సూచిస్తున్నారు. చేవెళ్ల నుంచే బీసీల సాధికారతకు నాంది పలుకుదామని పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, మే 3 (నమస్తే తెలంగాణ)

మన ఓట్లు మనమే వేసుకుందాం..

ఇంతకాలం బీసీలను అగ్రవర్ణాల వారు ఓట్లు వేసే వారిగానే చూశారు. బీసీల్లో చైతన్యం వచ్చింది. మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీ నాయకుడైన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకొని తీరుతాం. బీసీ కులాల ఐక్యతకు ఆయన ఎంతో కృషి చేశారు. అలాంటి వ్యక్తి ఏ పార్టీ నుంచి చేవెళ్ల ఎంపీ బరిలో ఉన్నారనేది ముఖ్యం కాదు. బీసీ నేతగా గెలిపించుకునే బాధ్యత ప్రతి బీసీ బిడ్డపైనా ఉన్నది. బీసీని గెలిపించుకొని బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం.

- వెంకటేశ్‌గౌడ్, నాగారం, ధారూరు మండలం.

బీసీ బిడ్డను పార్లమెంట్‌కు పంపిద్దాం..

పార్లమెంట్‌లో బీసీల గళం విప్పేందుకు ఈ లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. చేవెళ్ల నుంచి చాలా ఏండ్ల తరువాత బీసీ నేతకు పోటీ చేసే అవకాశం వచ్చింది. దీన్ని బీసీలందరం సద్వినియోగం చేసుకుని పార్టీ లకతీతంగా కాసానిని గెలిపించుకుందాం. బీసీలను చిన్న చూపు చూసే నాయకులకు సరైన గుణపాఠం చెబుతాం.

- రమేశ్, నాగారం గ్రామం, ధారూరు మండలం

జ్ఞానేశ్వర్ గెలుపు.. బీసీ ఐక్యతకు మలుపు

చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. అన్ని కులాల వారు పార్టీలకతీతంగా ఓట్లు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. అధికారంలో ఉన్న పార్టీల్లోకి జంపింగ్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని ఎవరూ నమ్మొద్దు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నాం. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని గెలిపించుకుంటే మన హక్కులను మనం సాధించుకోవచ్చు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలి

- రాంగోపాల్, సిరిగాయపల్లి గ్రామం, పూడూరు మండలం

బీసీలను ఏకం చేశాడు..

2006లోనే 96 బీసీ కులాలను ఏకం చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. జడ్పీచైర్మన్‌గా పని చేసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అలాంటి నాయకుడికి చేవెళ్ల పార్లమెంట్ నుంచి ఎంపీ టికెట్‌ను కేసీఆర్ కేటాయించడం సంతోషకరం. బీసీలందరం పార్టీలకతీతంగా ఏకమై.. బడుగు, బలహీన వర్గాల నేతను పార్లమెంట్‌కు పంపిద్దాం. కారు గుర్తుకే ఓటేద్దాం.

- జె.నర్సింహులు,రాకంచర్ల గ్రామం,పూడూరు మండలం

బీసీల సత్తా చాటుతాం..

లోక్‌సభ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకొని బీసీల సత్తాను చాటుతాం. ఎన్నో ఏండ్లుగా బీసీలు ఓటు బ్యాంకుగానే మిగిలిపోయారు. రాజకీయాల్లో రాణించేందుకు అవకాశాలు రాలేదు. ఈసారి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ బిడ్డ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఆ అవకాశం వచ్చింది. దీనిని సద్వినియోగం చేసుకోవాలంటే కాసానికి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

- సుమన్ జీ, దుగ్గాపూర్ గ్రామం, పెద్దేముల్

కాసానిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం..

ఈ ఎన్నికల్లో ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా చేవెళ్ల నియోజకవర్గం నుంచి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. అగ్రవర్ణాల వారు బీసీలను కొన్నేండ్లుగా ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. అలాంటి రాజకీయ నాయకులకు కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతో గుణపాఠం నేర్పుతాం. బీసీల ఐక్యతను చాటుతాం. కాసాని గెలిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది.

- దస్తప్ప, దుగ్గాపూర్ గ్రామం, పెద్దేముల్

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి..

లోక్‌సభ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి బీసీ నాయకుడిని గెలిపించుకోవాలి. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థిగా బీసీనేత కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం ఇవ్వ డం సంతోషకరం. ఆయన బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చారు.

- కల్వకోల్ వెంకట్‌యాదవ్, మాజీ సర్పంచ్ షాబాద్

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాఎగురేద్దాం..

లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయాలి. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడంలేదు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించడం గొప్ప పరిణామం. కాసాని జ్ఞానేశ్వర్ జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. అలాంటి వ్యక్తి పార్లమెంట్‌కు వెళ్తే బడుగు, బలహీనవర్గాలతో అన్ని వర్గాల సమస్యలు పరిష్కారమవుతాయి.

- కందివనం నర్సింహులుగౌడ్, మన్‌మర్రి(షాబాద్)

బీసీలు చైతన్యం చాటాలి..

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైనది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకునేందుకు బీసీ కుటుంబాలు తమ ఓటును తమకే వేసుకోవాలి. బీసీలు అమ్ముడుపోతారని, బీసీల్లో ఐక్యతలేదని, వారు ఎప్పుడూ ఒక్కటిగా ఉండలేరన్న వాదనకు తెరపడాలంటే కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని మాజీ సీఎం కేసీఆర్ బీసీ వర్గానికి చెందిన కాసానికి కేటాయించడం సంతోషకరం.

- టి.ప్రేమ్‌గౌడ్, మైలార్‌దేవ్‌పల్లి

కాసాని.. ప్రజల మనిషి

బీసీల ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నది. ఆయన జడ్పీచైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.అలాంటి వ్యక్తిని లోక్‌సభకు పంపిస్తే మన సమస్యలను పార్లమెంట్‌లో వినిపిస్తారు.చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు వచ్చిన అవకాశాన్ని మనమంతా వినియోగించుకుని పార్టీలకతీతంగా కాసానిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- యంజాల శేఖర్, పద్మశాలిపురం, మైలార్‌దేవ్‌పల్లి

అహంకారపూరిత మాటలు సరికాదు..

బీసీలకు ఎన్నికల్లో సీట్లు ఇవ్వకపోగా..వారిపై అహంకారపూరితంగా మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు సరికాదు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి. అప్పుడే బీసీల ఐక్యత సమాజానికి చాటినట్లు అవుతుంది. ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. కేసీఆర్ బీసీ వర్గానికి పెద్దపీట వేసి బీసీలకు లోక్‌సభ సీట్లు కేటాయించడం సంతోషకరం. ప్రతి బీసీ బిడ్డా ఓ సైనికుడై బీసీ నాయకుడి గెలుపునకు కృషి చేయాలి.

- ప్రీతి, మియాపూర్

బీసీ నాయకుడికి పట్టం కడుదాం..

జనాభాలో బీసీలు అధికంగా ఉన్నా రాజకీయాల్లో ప్రాధాన్యం లభించడంలేదు.ఎన్నో ఏండ్లుగా అగ్రవర్ణాల వారు బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు. చాలా రోజుల తరువాత బీసీ నాయకుడిని గెలిపించుకునే అవకాశం వచ్చింది. ఈ ఎన్నికల్లో బీసీలందరూ పార్టీలకతీతంగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. బీసీల సత్తా చాటుదాం.

- భగత్‌కుమార్, మియాపూర్

బీసీలు ఏకతాటిపైకి రావాలి

బీసీలంతా పార్టీలకతీతంగా ఏకతాటిపై వచ్చి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ ఎంపీలే. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతోకాలంగా కృషి చేస్తున్న ఆయన్ను గెలిపించుకుంటే బీసీల సమస్యలపై పార్లమెంట్‌లో మాట్లాడుతారు. బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కేటాయించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు. కాంగ్రెస్, బీజేపీలు బీసీలపై చిన్న చూపు చూస్తున్నాయి.

- శివకుమార్‌గౌడ్, ఎన్టీఆర్‌నగర్, ఆర్కేపురం

కాసాని గెలుపును ఆపలేరు..

చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి బీసీల ఐక్యత, సత్తాను చాటుతాం. బీసీలకు బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పెద్దపీట వేసింది. ఎంపీ టికెట్‌ను కేటాయించింది. ఇలాంటి అవకాశం మళ్లీరాదు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని జిమ్మికులు చేసినా జ్ఞానేశ్వర్ గెలుపును ఆపలేరు. బీసీలను కించపరుస్తూ మాట్లాడిన అగ్రవర్ణ నాయకుడికి తగిన బుద్ధి చెప్పాలంటే జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి బీసీపైనా ఉన్నది.

- సంతోష్, ఆర్కేపురం

కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యనేతలతో సమావేశమైన ఎమ్మెల్యే వివేకానంద్, మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

దుండిగల్, మే 3 : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) శనివారం కుత్బుల్లాపూర్‌లో నిర్వహించనున్న రోడ్ షోను విజయవంతం చేద్దామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నేతలతో ఆయా డివిజన్‌లల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కేటీఆర్ కుత్బుల్లాపూర్‌లో శనివారం సాయంత్రం రోడ్‌షో నిర్వహించనున్నారని తెలిపారు. సాయంత్రం గంటలకు షాపూర్‌నగర్‌లోని సాగర్‌హోటల్ చౌరస్తా వద్ద మీటింగ్ ఉంటుందన్నారు.ఈ రోడ్‌షోకు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, మహిళా నాయకురాళ్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా డివిజన్‌లకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోకండి!

మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి గెలుపుకోరుతూ సుభాష్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్

బాలాజీనగర్ డివిజన్ పార్కులో వాకర్స్‌ను కలిసి మాట్లాడుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కుత్బుల్లాపూర్/కేపీహెచ్‌బీ కాలనీ/అల్లాపూర్/బాలానగర్, మే 3: ఒకసారి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు మోసపోయాం.. ఇప్పుడు బీజేపీ ఊపదంపుడు మాటలు నమ్మి మరోసారి తెలంగాణ ప్రజలు మోసపోరాదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోరుతూ సుభాష్‌నగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేశ్‌రెడ్డితో కలిసి ఇంటింటా తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలకు ప్రలోభపడి గెలిపించారు. కానీ ఇప్పుడు ఏం జరిగిందని, ఆరుగ్యారంటీలు ఎక్కడికి పోయాయి.. ఒక్క ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్పా ఇంకేముందని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. భూగర్భజలాలు అడుగంటాయని, కరెంటు కోతలు మొదలయ్యాయని, పంటలు ఎండిపోయే దుస్థితి నెలకొందన్నారు. ఇలాంటి వాళ్ల మాటలకు మోసపోయి మరోసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసుకోరాదని, గత పదేళ్లుగా సస్యశ్యామలంగా విరిసిల్లిన తెలంగాణకు పూర్వవైభవం తీసుకురావాలంటే కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మన తెలంగాణ రాష్ట్రాన్ని మనమే అభివృద్ధి చేసుకునే దిశగా ఆలోచన చేయాలని కోరారు.

- **బీఆర్ఎస్‌కు ఓటేద్దాం... తెలంగాణను పరిరక్షించుకుందాం**
- **కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**
- **రాగిడి లక్ష్మారెడ్డి లోకల్.. మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి**
- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

❖ కేపీహెచ్‌బీ కాలనీ: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లోకల్..కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నాన్‌లోకల్ అని.. స్థానిక సమస్యలు తెలిసిన రాగిడి లక్ష్మారెడ్డిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించి సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలాజీనగర్ కాలనీ, ఆంజనేయనగర్ కాలనీల్లోని పార్కుల్లో తిరిగి వాకర్స్‌తో, ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల కృషి ఫలితంగా హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారిందని, విదేశీ పారిశ్రామికవేత్తలు పెట్టబడులు పెట్టడం వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగాయని, బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు, ప్రభాకర్ గౌడ్, హరినాథ్, జిల్లా గోపాల్, మున్నా భాయ్, పాండు గౌడ్, నేతలున్నారు.

❖ అల్లాపూర్: పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే సంక్షేమాభివృద్ధి జరిగిందని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ లో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

❖ బాలానగర్:మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని దీన్‌దయాల్‌నగర్, కార్మిక నగర్‌లలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ కరపత్రాలు అందజేసి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను వేడుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సారు వస్తేనే అభివృద్ధి, సంక్షేమం

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులరెడ్డి

కొండాపూర్, మే 3: తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ సారును కోరుకుంటున్నారని, ఆయన వస్తేనే అభివృద్ధి, సంక్షేమాలు అందుతాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా శుక్రవారం చందానగర్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమలుకు నోచుకోని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, పాలన ప్రారంభమైన 3 నెలలకే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. మరోసారి మోసపూరిత హామీలతో ఓట్లడుగుతున్న నాయకులకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. చేవెళ్ల గడ్డపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికుల పాల్గొన్నారు.

నానక్‌రాంగూడలో..

శేరిలింగంపల్లి, మే 3: చేవెళ్ల గడ్డపై మరోసారి హ్యాట్రిక్ సాధించి బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రాంగూడలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చందానగర్‌లో..

కొండాపూర్, మే 3 : చేవెళ్ల పార్లమెంట్‌లో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె చందానగర్‌లోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, నాయకులు గుడ్ల ధనలక్ష్మి, అక్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

కాసానిని గెలిపించుకుందాం..

మియాపూర్, మే 3: చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని గెలిపించాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం డివిజన్‌లోని హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికీ తిరిగి అందించారు.

❖ చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపు కోసం మియాపూర్ డివిజన్‌లో బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎఫ్‌సీఐ కాలనీ, వీడియో కాలనీ, టీఎస్ నగర్, ఎమ్మెనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ పార్టీ నేతలు, మహిళా నేతలు, కాలనీ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్వో

స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏఆర్‌వో స్నేహ శబరీష్‌తో సమీక్షిస్తున్న ఆర్వో శశాంక్

మియాపూర్, మే 3 : చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో శుక్రవారం ప్రారంభమైన పార్లమెంట్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఈనెల 8వ తేదీ వరకు కొనసాగనున్నది. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఏఆర్‌వో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంతో పాటు స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా ఎన్నికల అధికారి(ఆర్వో), కలెక్టర్ శశాంక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగుల వివరాలను, కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను ఏఆర్‌వో స్నేహ శబరీష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్ట్రాంగ్‌రూమ్ భద్రతకు చేపట్టిన చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్వో శశాంక్ మాట్లాడుతూ.. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వేసిన బ్యాలెట్ పేపర్లతోపాటు శనివారం నుంచి మూడురోజులపాటు కొనసాగనున్న హోం ఓటింగ్ బ్యాలెట్ పత్రాలను సైతం స్ట్రాంగ్‌రూమ్‌ల్లో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి సీల్ వేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లకు తగు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, హోం ఓటింగ్‌ను సైతం అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి ఓటరు విధిగా ఓటరు స్లిప్పును అందించాలని, బీఎల్‌వో సూపర్‌వైజర్లు సహా సంబంధిత అధికారులు ఈ ప్రక్రియను పటిష్టంగా పర్యవేక్షించాలని ఆర్వో శశాంక్ ఆదేశించారు. నియోజకవర్గంలో ఓటింగ్ ప్రక్రియకు చేపడుతున్న చర్యలను ఏఆర్‌వో స్నేహ శబరీష్ ఆర్వోకు వివరించారు. కార్యక్రమంలో ఈఆర్‌వో రజనీకాంత్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఏఈఆర్‌వో వంశీకృష్ణ పాల్గొన్నారు.

❖ పార్లమెంటు ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు నియోజకవర్గ ఏఆర్వో స్నేహ శబరీష్ పేర్కొన్నారు. ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పును అందిస్తున్నామన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీని ఏఆర్‌వో ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్లిప్పుల పంపిణీలో బీఎల్‌వోలు పకడ్బందీగా పని చేయాలని, నిర్లక్ష్యాన్ని సహించబోమని ఏఆర్‌వో స్నేహ శబరీష్ స్పష్టం చేశారు.

❖ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో జిల్లా ఎన్నికల అధికారి(ఆర్వో), జిల్లా కలెక్టర్ శశాంక్ శుక్రవారం పర్యటించారు. నియోజకవర్గంలోని ఖాజాగూడ, రాయదుర్గంలలో పలు పోలింగ్ కేంద్రాలను ఆర్వో పరిశీలించి వసతులను తనిఖీ చేశారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదని పూర్తిస్థాయిలో వసతులను కల్పించాలని ఆర్వో శశాంక్ ఈఆర్వో, డీసీ రజనీకాంత్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులను ఆదేశించారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ఇందిరమ్మ కాలనీవాసులు

దుండిగల్, మే 3: ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు సంబంధిత అధికారులకు సూచించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి,బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీకి చెందిన పలువురు మహిళలు శుక్రవారం శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయం ఆయనను కలిశారు. ఈ